# రైతు సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట

- కాంగ్రెస్‌ను నమ్మేపరిస్థితిలో లేరు
- కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి



ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

కోస్గి, అక్టోబర్ 18: కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న దొంగ హామీలని తెలంగాణ ప్రజలు నమ్మె పరిస్థితిలో లేరని కొడంగల్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి పట్నం నరేందర్ రెడ్డి అన్నారు. బుధవారం కోస్గి పట్టణం లోని 5వార్డులోని నాగ సాన్‌పల్లి, మసా యిపల్లిలో యన ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి పెద్దపీటవేసింది కేసీఆర్ ప్రభుత్వమేనన్నారు. కాంగ్రెస్ నాయకులకు ప్రజా సుక్షేంపై శ్రద్ధలేదని, కేవలం అధికారం కోసమే కుమ్ములా డకుంటున్నార న్నారు. గతంలో ఏదో చేస్తాడని రెండుసార్లు ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపించుకుంటే పదేండ్లలో మసా యిపల్లి గ్రామానికి రెండు సార్లుకుడా వచ్చి ఉండడన్నారు. 5సంత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న నేను ఈ గ్రామనికి 10,15సార్లు వచ్చానన్నారు. గతంలో గ్రామంలో సీసీరోడ్లు , బీటీ రోడ్లు తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఇప్పుడు గ్రామంలో చక్కని రోడ్లు ఇంటి ముందే నల్లా నీళ్లు వస్తున్నాయన్నారు. కాంగ్రెస్ నాయకలు కేవలం ఓట్ల సమ యములో మాత్రమే కని పించి ఓట్ల కోసం డ్రామలు చేస్తారన్నారు. వారిని ప్రజలు గమనించాల న్నారు. 6గ్యారం టీలను ముందు కర్ణాటక రాష్ట్రంలో అమలు చేసి చూపిం చమని సవాల్ విసిరారు. అక్కడ అమలు కాని పథకాలను తెలంగాణ ప్రజలు ఎట్లా నమ్ముతరన్నారు. నిత్యం నియో జకర్గ ప్రజలకు అందుబాటులో ఉంటు కొడంగల్‌ను మరింత అభివృద్ధి దిశగా తీసుకుపోతున్నానన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి రెండోసారి ఆశీర్వదించాలని కోరారు. అంతకు ముందు గ్రామల్లో పర్యటించి గ్రామ ప్రజలతో ముచ్చటించారు. కార్యక్రమంలో, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ శాసం రామకృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ మ్యకల శిరీష , పీఏసీసీవైస్ చైర్మన్ వైస్ వేణుగోపాల్, జెడ్పీటీసీ ప్రకాశ్ రెడ్డి , బీఆర్ఎస్ కోస్గి పట్టణ అధ్యక్షుడు మ్యకల రాజేశ్, కౌన్సిలర్లు మాస్టర్ శ్రీనివాస్, బందెప్ప, జనార్దన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వెంక టనర్సింహులు, రస్నం బాల రాజ్, యదయ్య, ఉస్సేనప్ప, బాల రాజ్, చైతన్య, వెంకట్రాములు, రాములు హన్మంతు, గంగిరెడ్డి పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ద్వారానే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే ఎస్ఆర్. రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి



ప్రచారం చేస్తున్న స్వాతిరెడ్డి

నారాయణపేట, అక్టోబర్ 18: బీఆర్ఎస్ ప్రభుత్వం ద్వారానే అభివృద్ధి సాధ్యమని పేట ఎమ్మెల్యే సతీమణి స్వాతిరెడ్డి అన్నారు. బుధవారం పట్టణం లోని 4వ వార్డులోని శ్రీనగర్ కాలనీలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికి తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలు ప్రతి ఇంటికి అందుతున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి మరో సారి ఎమ్మెల్యేగా రాజేందర్‌రెడిని గెలిపిం చాలని కోరారు. అంతకు ముందు గొడుగేరి హనుమాన్ మందిరం, సింగా రబేస్‌లోని హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి, ఏఎమ్‌సీ డైరెక్టర్ నారాయణమ్మ, మాజీ కౌన్సిలర్ విజయలక్ష్మి, బీఆర్ఎస్ నాయకులు చంద్రకాంత్, జగదీష్, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## బాధితుడికి జెడ్పీ వైస చైర్‌పర్సన్ పరామర్శ



చంద్రశేఖర్ ను పరామర్శిస్తున్న సురేఖారెడ్డి

మరికల్, అక్టోబర్ 18 : ఈ నెల 16 న బీఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన మోటర్ సైకిల్ ర్యాలీలో ప్రమాదవశాత్తు గాయపడ్డ మరికల్ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సూరిటి చంద్రశేఖర్‌ను బుధవారం మహబుబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని నవోదయ దవాఖానలో జెడ్పీ వైస చైర్‌పర్సన్ గౌని సురేఖారెడ్డి పరమర్శించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌కు మనోధైర్యన్నిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గొల్ల రాజేశ్‌యాదవ్, మరికల్ ఉప సర్పంచ్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతోజల్దిబిందె ఊరేగింపు



ఊట్కూర్, అక్టోబర్ 18: మండలకేంద్రంలో చౌడేశ్వరీ మాత ఉత్సవాల్లో భాగంగా బుధవారం జల్ది బిందె ఊరేగింపు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహ మూర్తుల ఊరేగింపు, జలాధివాసం, హోమం, మంగళహారతి నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. గురు, శుక్రవారం రోజులు నిర్వహించే అమ్మవారి ఉత్సవ వేడుకలు, విగ్రహ పునః ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని దేవాంగ కుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కోస్గి హన్మంతు, తోటప్ప, మోనప్ప కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వాడవాడలో బతుకమ్మ సంబురాలు





ఊట్కూర్, అక్టోబర్ 18: వాడవాడలా బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. బుధవారం ఆయా గ్రామాల్లో రంగు రంగుల పూలతో బతుకమ్మను పేర్చి మహిళలు, చిన్నారులు సందడి చేశారు. మల్లేపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ విద్యార్థులు బతుకమ్మలతో ఊరేగింపు నిర్వహిం చారు. బతుకమ్మకు ప్రత్యేక పూజలు చేసి ఆట పాటలతో అకట్టుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మాణిక్యమ్మ, అంగన్‌వాడీ టీచర్లు రాజేశ్వరి, రామేశ్వరి పాల్గొన్నారు.

### ధన్వాడలో...

ధన్వాడ, అక్టోబర్ 18 :ధన్వాడ ప్రభుత్వ జూనియార్ కళా శాలలో బుధవారం నాడు బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహిం చారు. కళా శాల ముందు బతుకమ్మలను ఉంచి తెలంగాణ పాటలు పాడుతూ విద్యార్తులు సంబురాలు నిర్వహించుకున్నారు. తెలం గాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత బతుకమ్మ పండుగను పెద్ద ఎత్తున గ్రామల్లో జరు పుకొం టున్నారు. కార్యాక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అబ్దుల్ ముజీబ్, అధ్యాపకులు వరలక్ష్మి, శ్రీని వాస్, సాంబశివుడు, మేరీ, నర్సయ్య, నరేశ్, శివకుమార్, కలా శాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

- డీఆర్డీవో గోపాల్‌నాయక్

నారా యణపేట టౌన్, అక్టోబర్ 18: ప్రశాంత వాతా వర ణంలో ఎన్నికలు నిర్వహించేలా అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకో వాలని ఎన్నికల శిక్షకులు డీఆర్డీవో గోపా ల్‌నాయక్, బీసీ సంక్షేమ శఖ అధికారి కృష్ణమా చారి, వ్యవసా యశాఖ అధికారి జాన్‌సుధాకర్ అన్నారు. బుధవారం పట్టణం లోని కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణపై నోడల్ అధికారులకు శిక్షణ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహిం చాల న్నారు.

ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ ఆఫీసర్స్, మైక్రో అబ్సర్వర్లు, సెక్టోరియల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, కౌంటింగ్ సూప ర్వైజర్లు, అబ్సర్వర్ల నియమకాల కోసం సరిపడా సిబ్బం దిని గుర్తించి, నియామ కాలు చేపట్టాల న్నారు. పోలింగ్, కౌంటింగ్, ఇతర ఎన్నికల విధులపై పూర్తి అవగాహన కల్పించేలా శిక్షణ తరగుతులు నిర్వహించాలన్నారు. అవసరమైన సిబ్బందిని రిజర్వులో ఉంచుకో వాలన్నారు. నియో జకవర్గాల వారిగా సరిపడా వాహనాలను సిద్దం చేసుకో వాల న్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈనెల 31 వరకు ఓటరు నమోదు చేసుకునేలా చూడాలన్నారు. పోలింగ్ శాతం పెంచేందుకు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కు వినియో గించుకునేలా విస్తృతంగా ప్రచారం, కళా జాత కార్యక్రమాలు నిర్వహించాల న్నారు. అక్రమ మద్యం, నగదు, మత్తు పదా ర్థాల సర ఫరాపై గట్టి నిఘా ఉంచాల న్నారు. శిక్షణలో నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## అన్నపూర్ణాదేవీగా భవానీ మాత



నారా యణపేట టౌన్, అక్టోబర్ 18: పట్టణంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. బుధవారం పట్టణం లోని ధ్రువపేట్‌లోని అంబభవాని మందిరంలో అమ్మవారు అన్నపూ ర్ణాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. కన్యకాపరమేశ్వరీ ఆల యంలో వాసవీమాత అన్నపూర్ణదేవి అలంకరణలో, శక్తిపీఠంలోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారు అన్నపూర్ణదేవి అలంకరణలో, అశో క్‌నగర్‌లోని మల్లాంబిక దేవి ఆల యంలో గౌరిగణేష సుబ్రహ్మణ్యం అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

### మరికల్‌లో...

మరికల్, అక్టోబర్ 18: మండల లోని తీలేరు, ఎలిగండ్ల, జిన్నారం, పెద్దచింతకుంట,కాళికదేవి దేవాల యంలో, వాసవీ మాత దేవాలయం, పాతకుర్వగేరి శివాల యంలో అమ్మవారికి ప్రత్యేక పూజాలను నిర్వహిం చారు. అనంతరం భక్తులకు తీర్థప్రసా దాలను పంపిణీ చేశారు.

### ధన్వాడలో..

మరికల్, అక్టోబర్ 18:మండల కేంద్రం లోని బీసీ కాలనీలో దుర్గ యుత్ అసో సియేషన్ ఆధ్వర్యంలో, అంబా భవానీ ఆల యంలో అమ్మవారు భక్తులకు అన్నపూర్ణ దేవి అవతారంలో దర్శనమిచ్చారు.

### ఊట్కూర్‌లో...

ఊట్కూర్, అక్టోబర్ 18: దేవీ శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా బుధవారం మండలకేంద్రంలోని భవానీ మందిరంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వ హిం చారు. కాత్యాయినీ దేవి అలంకరణతో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు నైవేద్యం సమర్పంచి మొక్కులు చెల్లించుకున్నారు. భజనలు, సంకీర్తనలతో అమ్మవారిని కొలిచారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు చౌద్రి అశోక్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.